19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 03 ఆగస్టు 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 2:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం ఎస్పీ మాట్లాడుతూ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.


# నకిలీ సెల్ఫీ కథలో మరో 28 మంది రాజన్నలు

**-హాజరు నమోదులో అంబేద్కర్, సీఎం రేవంత్ రెడ్డి, ఇతరుల ఫోటోలు**

**-ఒకరిపైనే చర్యలు.. మిగిత 28 మంది సంగతేంటి...?**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 2 :** ప్రభుత్వ ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫెషియల్ రికగ్నిషన్ సిస్టంను అందుబాటులోకి తీసుకరాగా, ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరయ్యే విధంగా పారదర్శకత కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. జగిత్యాల జిల్లాలోని పలు గ్రామ పంచాయితీల్లో కార్యదర్శులు తమ ఫోటోలకు బదులుగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలను అప్లోడ్ చేస్తున్నారు. సీఎం రేవంత్రెడ్డి ఫోటోతో హాజరు నమోదు చేసిన పంచాయితీ కార్యదర్శిపై సస్పెషన్ వేటు జిల్లాలో సంచలనం రేపుతోంది. సెల్ఫీ కథలో సస్పెండ్ రాజన్నలు ఇంకా చాలానే ఉన్నట్లు తెలుస్తోంది. చంద్రయ్యపల్లె కార్యదర్శి రాజన్న ఒక్క లే కాదనీ, తవ్వితే మరో 28 మంది బండారం బయట పడినట్లు వినికిడి. ఫెషియల్ రికగ్నషన్ మొబైల్ యాప్లో ఉద్యోగులు హాజరు ప్రక్రియ కొనసాగుతుంది. అయితే విధులకు హాజరైన పంచాయితీ కార్యదర్శులు స్పాట్ నుండి సెల్ఫీ తీసి యాప్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు ఫెషియల్ రికగ్నిషన్ యాప్లో ప్రతి రోజు ఒకే ఫోటో అప్లోడ్ చేస్తున్నారు. కొందరు పంచాయితీ కార్యదర్శులు విధులకు హాజరు కాకుండా తమ సహాయకులు, కారోబార్లతో పాస్పోర్టు సైజు ఫోటోలతో మొబైల్ఫోన్లను ఇచ్చి కార్యాలయాలకు హాజరైనట్లు ఫోటోలను అప్లోడ్ చేస్తున్నట్లు చంద్రయ్యపల్లె గ్రామ కార్యదర్శి సస్పెండ్ వ్యవహారంతో తెలుస్తోంది. చంద్రయ్యపల్లె కార్యదర్శి యాప్ను ఆ గ్రామ పంచాయితీ




కార్యాలయంలో పని చేసే కారోబార్ సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అప్లోడ్ చేయగా, సదరు కార్యదర్శిని జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. కార్యదర్శులు గ్రామ పంచాయితీ పరిధిలో ఉదయం 8 గంటలకే వచ్చి తమ సెల్ఫీ ఫోటోను ఫెషియల్ రికగ్నిషన్ యాప్లో హజరు నమోదుకు డిపిఆర్లో విధిగా పెట్టాలి. అలా అయితేనే సదరు కార్యదర్శి విధులకు హజరైనట్లు లెక్క. అలా కాకుండా కొందరు కొన్ని చోట్ల భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ ఫోటో, కొందరు సీఎం రేవంత్రెడ్డి ఫోటో, కొందరు పాస్పోర్టు సైజు ఫోటోలను అప్లోడ్ చేస్తూ హాజరు నమోదు చేస్తున్నారు. కొందరు గ్రామ పంచాయితీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు ఉండడంతో కారోబార్లకు ఆ గ్రామ పంచాయితీ ఫోన్లు అందించి ఫోటోలు అప్లోడ్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రయ్యపల్లి సంఘటనలో అక్కడి కారోబార్ సీఎం రేవంత్రెడ్డి ఫోటోలు అప్లోడ్ చేసినట్లు తెల్సింది. కాగా బుగ్గారం మండలంలోని మరో మూడు గ్రామపంచాయితీల్లో కార్యదర్శులు భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ ఫోటోలను అప్లోడ్ చేయడం జరిగింది. జిల్లాలో వరుసగా ఈ సంఘటనలు జరుగుతున్న మండలాల పరిధిలోని ఎంపివోలు, డిఎల్పివో, జిల్లా పంచాయితీ అధికారులు ఈ తతంగంపై ఇంత వరకు దృష్టి పెట్టకపోవడం చూస్తే విధుల విషయంలో అలసత్వం ఏవిధంగా ఉందో స్పష్టమవుతుంది.

యంపిఓలపై చర్యలు ఏవి....

నకిలీ సెల్ఫీల వ్యవహారంలో చందయ్యాపల్లె కార్యదర్శి రాజన్న ను హుటా హుటిన సస్పెండ్ చేసిన జిల్లా అధికారులు, రాష్ట్ర పంచాయత్ రాజ్ కమిషనర్ ఈ వ్యవహారం లో మరో 28 మంది పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్ ఇతర ఫోటోలతో గత కొంతకాలంగా విధులకు ఎగణామం పెడుతున్నా వారి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తుంది. అదేవిదంగా కార్యదర్శుల పై అజమాయుషి చూసే యంపి ఓ లు, ఎంపిడిఓ లపై. అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై విమర్శలు వస్తున్నాయి. సీఎం రేవంత్రెడ్డి ఫోటో అప్లోడ్ విషయంలో కార్యదర్శిని సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు, డా.బిఆర్. అంబేద్కర్, ఇతర ఫోటోలు అప్లోడ్ చేసిన వారిపై, పాస్పోర్టు సైజు ఫోటోలను అప్లోడ్ చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

-2లో

### అర్హులైన ప్రతి ఒక్కరికీ

## రేషన్ కార్డులు అందించడమే లక్ష్యం





**-పేదల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం**

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 02 :** అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని, ఇది నిరంతర ప్రక్రియగా కొన సాగుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం మంత్రి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్ర సాద్ తో కలిసివెల్గటూర్ఉమ్మడి మండలానికి చెందిన లబ్ధిదారు లకు నూతన రేషన్ కార్డులను వెల్గటూర్ ఎం పీపీ కార్యాలయంలో పంపిణి చేశారు. వెల్గ టూర్ మండలానికి 883, ఎండపల్లి మండలానికి 686,తెల్ల రేషన్ కార్డులు,37 మంది లబ్ధిదారులకు కళ్యా ణలక్ష్మీ, షాదీ ముబారక్, 50 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 15 లక్షల 25 వేల 500 ల విలువగల చెక్కులను మంత్రి అడ్లూరి పంపిణిచేశారు. అనంత రం మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యం లో నిర్వహించిన తల్లిపాలవారో త్సవంలో మంత్రి పాల్గొని వారోత్స వాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఆరు నెలలు నిండిన

- 2లో

### అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో

## ఘనంగా ఫారెస్ట్ డే వేడుకలు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 2:** విద్యార్థులకు సృజనాత్మకంగా బోధించడం ద్వారా వారు పలు విషయాలను నేర్చుకోవడానికి ఉత్సాహం ప్రదర్శించడంతోపాటు విషయపట్ల సమగ్ర అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మంకమ్మతోట లోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి "ఫారెస్ట్ డే" కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాల పట్ల విశ్లేషణాత్మకంగా సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉందని ముఖ్యంగా సమాజంలో ప్రభావితం చేసేటువంటి అంశాల గురించి వారికి తప్పనిసరిగా తెలియచేయాలని కోరారు ప్రభావిత అంశాలలో ఒకటైన అడవుల గురించి విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయడంతో పాటు అడవిలో కలిగే లాభాల గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేయాలని మరియు అడవుల యొక్క ప్రభావాన్ని ఏ విధంగా ఉంటుందో పలు కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు స్పష్టంగా తెలియజేసి ఆసక్తిని పెంచాలని కోరారు. పలు రకాల ఫలాలను వనరులను కల్పించేది అడవులేనని, అడవుల వలన నీటి సంరక్షణ జరుగుతుందని,



ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన వాయు కాలుష్యం నుండి రక్షిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని మరియు శ్రద్ద వహించాలని మరియు దేశ ఆర్థిక వనరులను పెంపొందించిన వారవుతారని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిశ్రమల యొక్క స్థాపన వలన అడవుల శాతం తరుగుతున్నదని ఇది చాలా విచారకరమైన విషయం అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ అడవులను సంరక్షించడానికి పాటుపడాలని మరియు ప్రభుత్వానికి చేయుతగా నిలవాలని వారు కోరారు.భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు కార్యక్రమాలు ముఖ్యంగా అడవి రాజులు,

-2లో

## అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో ఘనంగా ఫారెస్ట్ డే వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...** అడవి చేస్తుంది జీవితం నాటికలు చాలా ఆకట్టుకున్నాయి ముఖ్యంగా విద్యార్థులు ఆలపించిన పలు వృక్షాల గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు వేడుకలలో భాగంగా పాఠశాల ప్రాంతాన్ని అందంగా వివిధ వృక్షాల రూపాలలో అలంకరించారు మరియు పలువురు విద్యార్థులు పలు జంతువుల మరియు వృక్షాల ఆకారాలలో దుస్తులు ధరించి సందడి చేశారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**అంగన్వాడీ పిల్లలకు అన్నప్రాసనగావించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలసంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని, ఇందులోభాగంగానే ఏళ్ళ తరబ డి నిరీక్షిస్తున్నపేదలకుతెల్లరేషన్ కార్డులు,సన్నబియ్యం, ఇందిర మ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం, మహిళా సంఘాలకు వడ్డీలేని ఋణాలు అందజేసి మహిళల ను కోటీశ్వరులను చేయాలన్న దృఢసంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.రేషన్ కార్డుల్లో పేరులేని వారు నమోదు చేసుకోవాలని, రేషన్ కార్డుల మంజూరి ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రస్తుతం అర్హత ఉండి కార్డులు లేనివారు బాధపడాల్సిన అవస రం లేదన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హతఉంటే రేషన్ కార్డుమంజూ రి అవుతుందన్నారు.గతంలోని ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు రేషన్ కార్డులు మంజూరి చేసి పేదల కలనెరవేర్చిందని మంత్రి తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో సంక్షేమాభివృద్ధి సాధిం చే దిశగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈకార్య క్రమంలో జగిత్యాల ఆర్డీఓమధు సూదన్,తహసీల్దార్ శేఖర్, ఎంపీడీఓ కృపాకర్, ప్రజాప్రతిని ధులు, పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

### -హర్షం వ్యక్తం చేసిన

### -తాజా మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 2. :** తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దిద్దిళ్ళ శ్రీధర్ బాబు మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎండి.మంజూర్ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా లొంక కేసారం,కల్వచర్ల గ్రామాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులతో పాటు కల్వచర్ల కమాన్ నుండి లొంక కేసారం వరకు సీసీ రోడ్డును మంజూరు చేయవలసిందిగా కోరారు. ఉమ్మడి కల్వచర్ల గ్రామ ప్రజల కోరిక మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పనులు చేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని కల్వచర్ల గ్రామానికి సిసి రోడ్డుకు నిధులు కేటాయించారు. సీసీ రోడ్డు పూర్తయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రెండు గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కల్వచర్లతో పాటు లొంక కేసారం గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనుల కోసం మంత్రి శ్రీధర్ బాబును మళ్ళీ కలవడం జరుగుతుందని మంజూర్ పేర్కొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ పాలన







**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**-వీ హబ్ ఉప కేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు**

**-మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి**

**-ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) ఆగస్టు 02 :** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ,అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు.ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్ల రూపాయలు మహిళల తరపున ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామని అన్నారు.మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు. రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సోమ్ము విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని, ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు, మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా మూడు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అంతకుముందు మంథని పట్టణం లో పెట్రోల్ బంక్ ఏరియా ,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డులో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో నెలకొల్పిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను, రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో కల్వచర్ల నుంచి లోంక కేశారం వరకు నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు. మంథని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంథని పట్టణంలో 20 కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే 410 ఇందిరమ్మ ఇండ్ల పైలాన్, 7 గ్రామాలలో కోటి 40 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు, ఎక్లాస్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 కోట్ల 70 లక్షలతో నూతనంగా నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్ పుస్తకాలు పంపిణీ చేసారు. అటవీశాఖ%ఉ% మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

# జర్నలిస్టులను విమర్శించడం ముఖ్యమంత్రికి తగదు

**-అ ఆ లు ఏబీసీడీలు రానోల్లు ముఖ్యమంత్రులు, మంత్రులు కాలేదా?**
**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**చురకలు ప్రతినిధి,పెగడపెల్లి , ఆగస్ట్ 02 :** కొందరు జర్నలిస్టులు పని పాట లేక రోడ్ల మీద తిరిగే చిల్లర వెదవలని వాళ్ళను చూస్తే దిగి పల్ల పల్ల కొట్టాలనిపిస్తాదని అ ఆ లు ఏబీసీడీలు రానివారు కూడా జర్నలిస్టు ముసుగులో చలామణి అవుతున్నారని జర్నలిస్టులను వాడు వీడు అంటూ ఏకవచనంతో సంబోధించడం ముఖ్యమంత్రికి తగదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక 100 రోజులు అని ఏడాదిన్నర గడిచిన హామీల అమలు ఏదని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల పక్షాన ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి జీర్ణించుకోలేక జర్నలిస్టుల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక సాయుధ పోరాటంతోనే తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన సీతక్క మంత్రి కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిషేధం విధించిన గద్దర్ పేరిట అవార్డులు ప్రకటించవచ్చు అ ఆ లు ఏబీసీడీలు రాని టంగుటూరి అంజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి కావచ్చు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయమని ప్రశ్నించే పత్రికల మీద యూ ట్యూబ్ ఛానెళ్ల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల సమస్యలను వెలికితీసే ప్రతి ఒక్కరు జర్నలిస్టులేనని అన్నారు.ప్రజల హక్కులు కాలరాయబడుతున్నపుడు ప్రశ్నించే ప్రతిఒక్కరు జర్నలిస్టేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చడానికి ప్రజల సమస్యలను ప్రతిపక్షాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే ప్రతివాడు జర్నలిస్టు అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని అన్నారు. నైతిక విలువలతో నిజమైన వార్తలను ప్రసారం చేసే సామాజిక మాధ్యమాలు నేటి సమాజంలో ఎంతో అవసరమని అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాసి వార్తలు రాయడం మానుకోవాలని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు.చట్టసభల్లో చట్టాలు చేసేవారికే విద్యార్హతలు అవసరం లేనప్పుడు పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సమాజాన్ని ప్రభావితం చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండేవారు ప్రతి ఒక్కరు జర్నలిస్టుల లాంటి వారేనని అన్నారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు కొత్తూరి బాబు, తోడేటి గట్టయ్య, కోట మల్లేశం మండల నాయకులు బోగ లతీష్,అంకం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆనంద హేల

**చురకలు విలేఖరి,జగిత్యాల, ఆగస్టు, 02 :** ఇంటర్మీడియట్ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ పిస్తా ఏర్పాటు చేశారు., ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉరకలేస్తున్న ఉత్సాహంతో ఆడి పాడారు,నూతన ఒరవడితో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది,ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేంధర్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకోవాలని నిరంతర సాధన వలనే డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, శాస్త్రవేత్తలుగా ఎదిగి మన సమాజాని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. శాస్త్రీయ నృత్యాలు కాకుండా జానపద మరియు సినీ గీతాల డాన్సులతో విద్యార్థులు ఎంతగానో అలరించారు . సభ మొత్తం కేరింతలతో అద్భుతంగా కొనసాగింది. కళాశాల డైరెక్టర్ శ్రీ నేరేళ్ళ మల్లేశం గౌడ్ విద్యార్థులను ఆశీర్వదించారు. కళాశాల ఉపన్యాసకులు సిబ్బంది మరియు విద్యార్థులుపాల్గొని



కార్యక్రమాన్ని అన్ని విధాలుగా విజయవంతం చేశారు.

## జూనియర్ న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 2 :** జూనియర్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని బీ.సీ న్యాయవాదుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కూర్మా చలం ఉమా మహేష్ మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు ఎక్కువ అయ్యాయని వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాల న్నారు.యువ న్యాయవాదులకు స్టేఫాండ్ రూ.10 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తు చేశారు .హెల్త్ ఇన్సూరెన్స్ పరిధిని పెంచాలని, స్టేషన్ బెయిల్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలన్నారు. జూనియర్ న్యాయవాదు లకు వారి ప్రాక్టీస్ ప్రారంభంలో ఆర్థికంగా సహాయపడటానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి, వృత్తిపరమైన మార్గదర్శకం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## తల్లిపాలు బిడ్డకు వ్యాక్సినులా పనిచేస్తాయి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 2 :** తల్లిపాలు బిడ్డకు వ్యాక్సిన్ లాగా పనిచేస్తాయని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు తాగించాలని అంగన్వాడీ సూపర్ వైజర్ కవితారాణి అన్నారు.జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ, కాపువాడ అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలా గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కవితారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు మొదటి వారంలో తల్లి పాల వారోత్సవాలు అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమైనవని, వీటిలో అనేక పోషకాలతో పాటు విటమిన్లు ఉంటాయన్నారు.బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాల మీదనే పెంచాలని,దాంతో పాటు పోషకాలు అందించాలన్నారు.గర్భిణీలకు సీమాంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, పవిత్ర, ఏఎన్ఎం మాదేశి శిరీషా, ఆశా కార్యకర్త లావణ్య, ఆయా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి, ఆగస్ట్ 02 :** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మెట్ పల్లి టౌన్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రైవేట్ ప్రవేట్ హాస్పిటల్ లోని తల్లిపాల గురించి అవగాహన కల్పించడం జరిగింది బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలి అన్ని విధాల శ్రేయస్కారం ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలి మెట్ పల్లి గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ సాజిద్ అహ్మద్ మిషన్ హాస్పిటల్ డాక్టర్ హెప్సిబా మేడం అంగన్వాడీ ప్రతిభ, శోభారాణి,షమీం అంగన్వాడి టీచర్లు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు.

## రక్తదానం చేసిన మహమ్మద్ ఆరిఫ్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఆగస్ట్ 02 :** రక్తదాన చేసి మరి ఒకరి ప్రాణాలు కాపాడిన ఆరిఫ్ కోరుట్ల లో ఒక హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాలునికి 14 సంవత్సరాలు అత్యవసరముగా B+బ్లడ్ 3యూనిట్స్ అవసరం కాగా మెట్ పల్లి పట్టణానికి చెందిన రాయల్ ఫ్రూట్స్ యజమాని మహమ్మద్ ఆరీఫ్ వెంటనే స్పందించి మరియు కోరుట్ల కు చెందిన ముక్త్యార్ రక్త దానం చేసారు వీరిని సన్మానం చేసి ప్రశంస పత్రాలు అందజేశారు అనంతరం కుటుంబ సభ్యులు మరియు పలువురు అభినందించారు.

## ఉర్దూ భాష పై శ్రద్ధ చూపండి

**-జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 2 :** విద్యార్థులకు ఉర్దూ భాష ప్రాముఖ్యతను తెలియజేసి ఉర్దూ భాష పై శ్రద్ధ చూపే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము సూచించారు. శనివారం స్థానిక రూబీ ఫంక్షన్ హాల్లో జరిగిన గవర్నమెంట్ హై స్కూల్ కాజీపుర(ఉర్దూ మీడియం) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎంఏ రహీం పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్ష లలో ఉర్దూ సబ్జెక్ట్ ఆప్షనల్ గా ఉన్నందున విద్యార్థులకు చిన్న వయసు నుండి ఉర్దూ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. అనంతరం పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత బ్యాక్ లాగ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వలేదని, ఇప్పుడు ప్రత్యేక రిక్రూట్మెంట్ ద్వారా దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 400 బ్యాక్ లాగ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాలకు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రహీం క్రమశిక్షణ మరియు అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా రహీంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమిఉద్దీన్, జమాతే ఇస్లామీ హిందూ నాయకులు షోయేబ్ ఉల్ హక్, పిఆర్టియు టిఎస్ నాయకులు వాజిద్, సైపుద్దీన్, యూసుఫ్ అలీ, తస్లీమ్ పాష, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సవాలు స్వీకరించిన మెట్‌పల్లి బిఆర్ఎస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఆగస్ట్ 02 :** యూరియా కొరత గురించి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయన్న మాట్లాడిన మాటలకు బదులుగా కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అయిలాపూర్ రైతు వేదిక దగ్గరికి వస్తే చర్చిద్దాం అని విసిరిన సవాలు స్వీకరించి మెట్ పల్లి బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్, పీసు తిరుపతి రెడ్డి, మొరపు తేజ, పిన్జరి హరీష్, శ్యామ్ లను అయిలాపూర్ కు తరలి వెళ్తుండగా వారిని వట్టివాగు వద్ద మెట్ పల్లి పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మపురి మండల్ తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త జువ్వాడి కృష్ణారావు మొన్న యూరియా కొరత గురించి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అన్న మాట్లాడిన మాటలకు ప్రతీకగా ఐలాపూర్ రైతు వేదిక దగ్గరికి వస్తే చర్చిద్దామని విసిరిన సవాలకు నీ స్థాయికి సంజయ్ అన్న ఎందుకు మా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సరిపోతారు అని ఈరోజు నియోజకవర్గ నలుమూలల నుండి బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను పెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసి ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అడ్డం పెట్టుకొని పోలీస్ యంత్రాంగాన్ని వాడుకొని ఎక్కడి అక్కడ అక్రమ అరెస్టులు చేయించినావు ఇంత భయపడే వాడివి సవాల్ విసిరినప్పుడు ఎవరు వస్తే ఏంటి ఎదుర్కోవాలి కదా అయినా మీరు ఇప్పటికీ ఏటువంటి పదవి చేయని వారికి ప్రజాక్షేత్రంలోనే లేరు మా కోరుట్ల నియోజకవర్గం ఏర్పడిన నుండి ఇప్పటికీ ఐదు సార్లు పోటీ చేస్తే కూడా మిమ్మల్ని ప్రజలు ఆదరించాను కూడా ఆదరించలేదు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలు ఎన్నుకోబడిన మా ఎమ్మెల్యే సంజయ్ అన్న మీదన మీరు సవాలు విసరడం ప్రజలు అసలు ఆదరించలేదు ఎన్నిసార్లు పోటీ చేసిన కూడా ప్రజాక్షేత్రంలో కానీ ప్రజలకు ఎప్పుడైనా ఏదైనా సేవ చేస్తే కదా మీరు ఇక్కడే అర్థమయిపోతుంది ప్రజలు మిమ్మల్ని అసలు గుర్తించని కూడా గుర్తించడం లేదు అంటే కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఇన్ని రోజుల నుండి మీరు ఎన్నిసార్లు పోటీ చేసిన గెలిపించట్లేదని నియోజక వర్గం పట్ల కోపాన్ని చుయిస్తున్నారా మీకు నియోజకవర్గ మీద అంత చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో అధికారం ఉంది మీ కాంగ్రెస్ పార్టీ కదా ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించే డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తే ప్రజలే గుర్తిస్తారు కదా మరి నీకు రైతుల పట్ల అంత చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికీ రైతు రుణమాఫీ కానీ రైతులు ఎంతోమంది ఉన్నారు మీ వ్యవసాయ శాఖ మంత్రి గారే చెప్తున్నారు కదా ఇంకా పూర్తిగా రైతు రుణమాఫీ కాలేదు రాష్ట్రంలో యూరియా కొరత ఉందని మరి మీకు అవసరమా సవాళ్లు విశ్రడం లేకుంటే ప్రజల్లో సంజయ్ అన్న కి వస్తున్న అభిమానాన్ని చూసి ఓర్వలేక ఇదంతా చేస్తున్నారా ఇప్పటికైనా ఈ బట్ట కాల్చి మీద వేసే రాజకీయాలు మానుకొని ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే బాగుంటుందని మరియు రేపు నియోజకవర్గాలు విభజన జరిగితే మీరు ఎక్కడికి వెళ్ళిపోతారో తెలియదు ఇక్కడి నుండి వచ్చారో తెలియదు ఇలా సవాలు విసురుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించుకుంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేసుకుంటూ ఎవరు ఏం చూడట్లేదు అనుకుంటే అది మీ మూర?త్వం ప్రజలు అందరు అన్ని గమనిస్తున్నారు రేపు ఏ ఎన్నికైన మళ్ళీ కోరుట్ల నియోజకవర్గం గడ్డమీద అయినా ఏ ఊరిలో అయినా ఏ పట్టణంలో అయినా మళ్ళీ ఎగిరేది బిఆర్ఎస్ జెండా నే అని ఈ సందర్భంగా మేము మీకు తెలియజేస్తున్నాము.

# చలో గోవా పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఆగస్టు, 02 :** జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్య క్షులు బ్రహ్మాండభేరి నరేష్ ఆధ్వర్యంలో చలో గోవా పోస్టర్ను బీసీ సంఘం నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేమెంతో మాకు అంత అనే నినాదం తో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరించాలని బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యుడు బిపి మండల్ ఆగస్టు 7 జయంతిని పురస్కరించుకొని ప్రతిఏటా అన్ని రాష్ట్రాల్లో జయంతి ఉత్సవాల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం గోవా యూనివర్సిటీ దగ్గర శాంటాక్రోచ్ గోవాలో అఖిలభారత జాతీయ ఓబీసీ పదవ మహాసభను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు. ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని, 42 శాతం అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్లతో జాతీయ ఓబీసీ మహాసభలు అనేక తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూమి రమణ, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖేష్ ఖన్నా,బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జల, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి పెండెం గంగాధర్, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మనోజ్ కుమార్, రాష్ట్ర బీసీ నాయకులు మానాల కిషన్ మరియు జిల్లా నాయకులు గంగిపల్లి శేఖర్ ,గంగిపల్లి వేణుమాధవ్, గంగిపల్లి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికన్న మిన్నా! లోకానలేదురా!!

## -పాఠశాలలో ముందస్తు స్నేహితుల దినోత్సవం





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 02 :** ఆగస్ట్ మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం పురస్క రించుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో స్నేహితుల దినోత్సవాన్ని జరిపించి అవగాహన కల్పించారు. ఆధునిక సమాజం లో,సాంకేతికత అందిపుచ్చుకుం టున్నప్పటికీ కుటుం బాల్లోని వ్యక్తుల మధ్య అంతరాలు ఏర్ప డుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బలంగా నిలుస్తుంది, వెలకట్టలేని ది,విలువైనది ఒక్క స్నేహబంధం మాత్రమే. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పటికీ స్నేహితుల ద్వారా పొందిన ఆనందాన్ని మరి ఏరకంగా పొందలేమన్నది నగ్న సత్యం. విద్యార్థులకు స్నేహితులయొక్క గొప్పతనాన్ని వివరిస్తూపాఠశాలలో స్నేహితుల దినోత్సవముందస్తు వేడుకలు నిర్వహించి విద్యా ర్థులు ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ బ్యాండ్ ధరింపజేస్తూ ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్,రమ్యశ్రీ, రజిత విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

## -జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 2 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్కు లేఖ రాశారు. నిర్మాణ రంగంలో ఇసుక అతి ముఖ్యమైందని, గతంలో మినిరల్ డెపవల్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ పాయింట్ మూతపడడంతో ఇండ్లు నిర్మిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక అందించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాలు అనుకొని ఉన్న శ్రీరాజరాజేశ్వర దేవస్థానానికి చెందిన ధర్మశాల స్థలంలో ఇసుక పాయింట్ ఏర్పాటు చేస్తే పట్టణ ప్రజలకు ఇసుక ఇబ్బందులు తొలగిపోతాయని, అక్రమ ఇసుక రవాణాను కూడా అరికట్టే అవకాశం ఉంటుందని లేఖలో పేర్కొన్నారు.

# గొర్రెలకు ముందస్తు టీకాలు వేయించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 2 :** ప్రస్తుత వర్షాకాల సీజన్ లో గొర్రెలకు ఎలాంటి వ్యాధులు వ్యాపించకుండా పశువుల వ్యాధి నివారణకు ఉచిత టీకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డా. కొమ్మెర మనీషా పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పశువైద్య, సంవర్ధక శాఖ అధ్వర్యంలో గొర్రెలకు బ్లూటంగ్,నీలి నాలుక,నోటివాపు వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలను వేశారు. ఈ మేరకు డా. మనీషా మాట్లాడుతూ ఆర్బీ వైరస్ అనే వ్యాధి వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపిస్తుందని దానివల్ల గొర్రెల పోషకులకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయని ఈ వ్యాధి సోకితే 70శాతం జీవాలకు వ్యాప్తి చెంది పదుల సంఖ్యలో మరణాలు చోటు చేసుకునే అవకాశం ఉందనీ గొర్లకాపరులు ప్రత్యేక దృష్టి సారించి వ్యాధి నివారణకు అవసరమైన ముందస్తు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమణయ్య,సబ్ ఆర్డినేట్ దిలీప్, గొర్లకాపరులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేటలో తల్లిపాల వారోత్సవాలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 2 :** మండలంలోని దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రంలో, పోషణ మాసం లో భాగంగా, అంగన్వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల వారవోత్సవాల్లో భాగంగా తల్లులు, గర్భిణీలు, పిల్లలకు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, సూపర్వైజర్ జానకి ఆదేశాల మేరకు, అన్నప్రాసన అంగన్వాడి సరుకుల పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ సైండ్ల రజిత మాట్లాడుతూ రక్తహీనత ఆరోగ్య విషయాలపై జాగ్రత్తలు డాక్టర్ సూచన మేరకు తీసుకుంటూ, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, క్యారెట్, బీట్రూట్, పల్లిపట్టి, వంటి పోషక లవణాలు గల ఆహారాన్ని తీసుకుంటూ జాగ్రత్తలు పాటించవలసిందిగా తల్లులకు,పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, గర్భిణీలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఆరెకటిక హిందూ స్మశాన వాటికను కబ్రాస్తాన్‌కు ఏలా ఇస్తారు

**-తహసీల్దార్‌ను ప్రశ్నించిన ఆరేకటికలు**
**-అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మా స్థలం గుంజుకునే ప్రయత్నాలు**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 02 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట కాకుల గుట్టవద్ద గల ఆరెకటిక హిందూ స్మశాన వాటికనుకబ్రాస్తాన్‌కు ఎకరం స్థలం ప్రొసిడింగ్‌ను ఎట్ల ఇస్తారని ఆరెకటికే సంఘం ప్రతినిధులు తహసీల్దార్ కార్యాలయానికి శనివారం వెళ్లి తహసీల్దార్ సుజాతను ఆరేకటికలు ప్రశ్నించారువెంటనే ప్రొసిడింగ్ కాపీని రద్దు పరచాలని వారు డిమాండ్ చేశారు,గత 110 సంవత్సరాలుగా మా తాత ముత్తాతల సమాధులు.అక్కడే కట్టుకున్నాము.దానికి "కటికొని"గుట్ట అనే పేరు కూడా ఉందని ఒకప్పుడు మా తాతలు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు పొలము అమ్ముకున్నారేకాని కటికోళ్ల గుట్టను అమ్మలేదని.అదేవిధంగా మా తాత ముత్తాతాల మా బాపుల మా అమ్మల గోరీలను అక్కడనే కట్టుకున్నా మని దాదాపుగా 200 కనీలతోటి హద్దులు కూడా ఏర్పాటు చేసుకున్నా మని గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంపి.ని బెట్టి జాగలు కొలిపించి అప్పుడే హద్దులు ఏర్పాటు చేసినారని అప్పటినుండి కబ్జాలో మేమో ఉండి కటికోళ్ళ గుట్టను వాడుకుం టున్నామన్నారు.దాదాపు 40 సంవత్స రాలు అక్కడే తాము ఉన్నప్పటికి కొంతమంది కన్ను పడి మాకు ఎకరం కావాలని రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మా యొక్క స్థలాన్ని గుంజుకునే ప్రయత్నంలో ఉన్నారని దయచేసి తహసీల్దార్ సంఘటన స్థలానికి వెళ్లి సమాధులను లెక్కించాలని,ఒకవేళ మా సమాదులకు ఎలాంటి ఆటంకం జరిగిన ఊరుకునేది లేదన్నారు,కలెక్టర్ వెంటనే సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆరెకటికలను చిన్న చూపు చూడకూ డదని రాష్ట్ర ఆరెకటిక అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరెకటిక సంఘం ప్రతి నిధులు అందరూ కలిసి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తహసీల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఆరెకటకలకు న్యాయం జరగకపోతే న్యాయం కోసం ఎక్కడికైనా వెళ్తామ న్నారు,ప్రజావాణిలో సోమవారం కలెక్టర్‌ను ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసును సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి వెళ్లి వివరిస్తామని తర్వాత తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు.తహసీల్దార్ ను కలిసిన వారిలో ఆరెకటిక సంఘం ప్రతినిధులు కిషన్ , మిరియాల్‌కర్ నర్సోజి, బాబు,చందు, రాజేష్,రాకేష్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి కార్మికులకు క్వాటర్లపై కౌన్సిలింగ్



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 2 : సింఇఆర్ క్లబ్ నందు ఆర్జీ-2 ఏరియా, జిడికె 11 ఇంక్లైన్ మరియు ఓసిపి-1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు మరియు చేంజ్ అఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ డిజిఎం (పర్సనెల్) అరవింద్ రావ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్ లో 518 క్వార్టర్లకు గాను 114 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 48 మంది హాజరైనారు అందులో 42 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డివైపిఎం వేణుగోపాల్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ మరియు క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమత, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి మరియు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు,బూట్ల టై బెల్ట్‌ల పంపిణీ

**-ది రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో**




చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 02 : ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు "ది"రాజేష్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో 34 మంది విద్యార్థులకు మండల విద్యాధికారి కృష్ణ హరి చేతుల మీదుగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ చేశారు.శనివారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ కుమ్మరి రాజేష్ స్కూల్‌ను సందర్శించి స్టూడెంట్స్ కు అవసరమయ్యే బూట్లు , టై, బెల్ట్ , అందజేసి తన ఔనత్యాన్ని చాటుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....వివిధ స్కూల్లో కొంత మంది పేద స్టూడెంట్స్‌లు షూ, టై,బెల్టు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకొని నా ఫౌండేషన్ ద్వారా వారికి అందజేయడం నాకు చాలా సంతోషంగా ఉన్నదన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణ హరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివుతున్న విద్యార్థులకు షూ, టై, బెల్ట్ లు అందజేసినందులకు పాఠశాల తరపున నా తరపున రాజేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయురాలు కరుణమయి మాట్లాడుతూ తమ పాఠశాల స్టూడెంట్స్ కు యూనిఫామ్స్ ఉన్నాయని బూట్ల , టై,బెల్ట్,లేకపోవడంతో కొంత వెలితిగా ఉందనే ఉద్దేశంతో మంచి మనసుతో బూట్లు,టై, బెల్ట్,వితరణ చేసిన ఫౌండేషన్ చైర్మన్ రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపి శాల్వతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల లింగం గౌడ్ ,పుల్లయ్యగారి తిరుపతి గౌడ్,ఎస్సి సెల్ కో కన్వీనర్ అంతేర్పుల గోపాల్ అనిల్ సామ్సన్ దానియేలు శరవింద, అంబేద్కర్ నగర్ అధ్యక్షులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి బాబా శతజయంతిని రాష్ట్ర వేడుకగా ప్రకటించిన ప్రభుత్వం

**-ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పలు వర్గాలు**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 02 : శ్రీ సత్య సాయి బాబా శతజయంతిని రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం పట్ల – ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి బాల్‌రెడ్డి, నంది కిషన్,శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పారి పల్లి రామిరెడ్డి శ్రీ సత్య సాయి బాబా సేవ సమితి సభ్యులు కొండ రమేష్ గౌడ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా ప్రకటించడంతో పాటు ఈ మేరకు గవర్నమెంట్ గెజిట్ విడుదలచేసినందుకు పలువురు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ శతజయంతి ఉత్సవాలను సేవ, సాధన, ప్రేమతో అందరం కలిసి జరుపుకుందాం.

## స్లాబ్ వరకు పూర్తి అయిన

# నమూనా ఇందిరమ్మ ఇల్లు

**-పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 02 : ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం వెనుక నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ వరకు పూర్తి అయింది.దానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరిశీలించారు. నమూనా ఇందిరమ్మ ఇల్లును స్థానిక కాంట్రాక్టర్ శనిగరం బాలరాజు నిర్మిం చారు.ఇందిరమ్మ ఇంటిని త్వరితగతిన పూర్తి చేసిన కాంట్రాక్టర్ బాలరాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినం దించారు.మండలంలోని ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులకు చూపెట్టడానికి నమూనా ఇందిరమ్మ ఇంటిని పూర్తి చేయాలని వారు ఆయన ను కోరారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,, ఏఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి బాల్‌రెడ్డి, ఎద్ల రాజ్ కుమార్ షకీల్ తదితరులు పరిశీలించారు.



## అంగన్వాడి సెంటర్ వద్ద

# అనుమానస్పదంగా వ్యక్తి మృతి

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 02 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఒగ్గు మల్లయ్య (60) అనే వ్యక్తి శనివారం అనుమానా స్పదంగా మృతి చెందినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.అతని భార్య ఒగ్గు ఎల్లవ్వ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన నా భర్త ఒగ్గు మల్లయ్య తండ్రి దుర్గయ్య అమాలి పని చేస్తూ జీవించేవాడు 01/08/2025 ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు.ఈరోజు అనగా శనివారం 02/08/2025 రోజున మధ్యాహ్నం అందాల రెండు గంటల ప్రాంతంలో రేస్ గణేష్ అనే వ్యక్తి లక్ష్మీ నరసింహ వైన్స్ ప్రాంతంలో అంగన్వాడి కేంద్రం వద్ద అనుమాన స్పదంగా పడి ఉన్నాడని కుటుంబ సభ్యులకి తెలిపాడు. నేను నా



చిన్న కొడుకు శివకుమార్ ఇద్దరం కలిసి అక్కడికి వెళ్లి చూడగా చనిపోయి ఉన్నాడు.నా భర్త చనిపోవడానికి గల కారణాలు తెలుసుకోవడానికి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాహుల్ రెడ్డి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పింగిలి వెంకయ్య ఫోటోకు పూలమాల వేసిన జిల్లా సేవాదల్ అధ్యక్షులు బొచ్చు చందర్



చురకలు ప్రతినిధి, హనుమకొండ ఆగస్టు 02 : జాతీయ జెండా రూపకర్త పింగాలి వెంకయ్య జయంతి సందర్భంగా పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో పింగిలి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ పాల్గొని పింగిలి వెంకయ్య ఫోటో కి పూలమాల వేశారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ భారత జాతీయ జెండా రూపకర్త, బహుముఖ వ్యక్తిత్వం, అంకితభావం కలిగిన స్వాతంత్ర సమరయోధుడు పింగిలి వెంకయ్య అని కొనియాడారు. భారత స్వతంత్ర పోరాట చరిత్రలో ఈ జాతీయ జెండాను మొదటిసారిగా ఆగస్టు 15, 1947 న ఢిల్లీలోని ఎర్రకోట వద్ద స్వాతంత్ర భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పుట్టరాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు నెట్టే బాలరాజ్, వైనాల కొమురయ్య, చిలుపూరు భాస్కర్, సాంబయ్య, పైడి కొమురయ్య, బండి రాజయ్య, గొల్లపల్లి భద్రయ్య, రాజన్న, కేతిరి సమ్మయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గడి బురుజు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 2 :** కోరుట్ల పట్టణంలోని కోట గడి బురుజుల పరిధిలో ఉన్న గ్రామ కుంటనాకు చెందిన భూములను భూ కబ్జాదారుల నుండి కాపాడాలని అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ భవనంలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి సుతారి రాములు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని కీలక తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా గడి బురుజు పరిధిలోని 3 ఎకరాలు 21 గుంటలు భూమిని గతంలో మున్సిపల్ కౌన్సిల్ కూరగాయల మార్కెట్ లేదా పబ్లిక్ పార్కు నిమిత్తం కేటాయించాలనే తీర్మానం చేసిందని, గడి బురుజుల చుట్టూ 300 మీటర్ల పరిధిలో భవన నిర్మాణానికి నిషేధం ఉన్నందున, గత నిబంధనల ప్రకారమే భూముల పరిరక్షణ జరగాలనే డిమాండ్ వ్యక్తమైందన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకుని ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, పార్లమెంట్ సభ్యుడు డా.ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే డా.కె.సంజయ్ కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి. తిరుపతి నాయక్, కుంచం శంకర్, చింత భూమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు వేగ్యారపు మురళి,బిఆర్ఎస్ నాయకులు ఎస్.డి. అన్వర్, భూపల్లి నాగేష్గజ్జెలి రాజగణేష్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మహిపాల్ నాయక్, మౌలానా, రామీల రాంబాబు, ఎల్లా పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయించాలని వినతి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 2 :** బిజెపి రాష్ట్ర నాయకులు డా.రఘును శనివారం మెట్ పల్లి మున్నూరు కాపు సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి వారి మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కోసం కోసం నిధులు కేటాయించాలని వినతిపత్రం అందించారు.రాష్ట్ర నాయకులు రఘు సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యేలా చూస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్,జిల్లా నాయకులు శ్రీకర్ గౌడ్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కకాశ కులానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డికి సంఘ నాయకులు వినతి**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఆగస్టు 2 :** తుర్కకాశ కులానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని, ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం సంఘ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుర్కకాశ తండాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించాలని, ఇండ్లు లేనివారికి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. తుర్కకాశల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ జహంగీర్, రాష్ట్ర సలహాదారు సయ్యద్ అలీం, జిల్లా అధ్యక్షుడు షేక్ ఇమామ్, జనరల్ సెక్రటరీ సయ్యద్ అలీ, నాయకులు సత్తార్, షాదుల్లా, హుస్సేన్,సలీం, కమాల్, కరీం, మాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలి



**-జిల్లా రవాణాశాఖ అధికారి బద్రు నాయక్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 2 :** ప్రమాదాల నివారణకు ఆర్టిసి డ్రైవర్లు కృషి చేయాలని జిల్లా రవాణాశాఖ అధికారి బద్రు నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టిసి డిపోలో ప్రమాదాల నివారణకు ఆర్టిసి డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్ద న్నారు. ట్రాఫిక్ నింబంధలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని, డ్యూటికి వచ్చే సమయంలో ఏకాగ్రతతో రావాలని, బస్సు కండక్టర్ చూడకుండా బస్సును రివర్స్ తీయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు రామారావు, ప్రమీల, ఏఎంవిఐ షేక్ రియాజ్, డిపో మేనేజర్ కల్పన, ఏఈఎం కవిత, సెఫ్టీ వార్డెన్ ఎస్.రెడ్డి, డ్రైవర్లు పాల్గొన్నారు.

### మొక్కట్రావుపేటలో

## బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 02 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రవుపేట గ్రామ బి ఆర్ ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు అడుగకుం డానే సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా ప్రజలను మోసం చేస్తుం దని ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి విస్తృత ప్రచారం చేపట్టాలని బిఆర్ఎస్ నాయకు లు సూచించారు.రాబోయే ఎన్ని కల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి జూపాక కుమార్,ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాకవెంకటేష్, మాజీ సర్పంచ్ లు ముల్కల్ల గంగారాం,యాగండ్ల తిరుపతి, మూగల సత్యం,నస్పూరినరసిం హచారి,రవి,బొందయ్య,తదితర మండల, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లూమింగ్ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు




**చురకలు ప్రతినిధి,కొత్తపల్లి, కరీంనగర్, ఆగస్టు 02 :** సమాజంలో అణిచివేయబడుతున్న, అభాగ్యులైన మహిళలకు అండగా నిలవడం కోసం, మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఇన్చార్జ్ మహిళా స్టేషన్ సిఐ శ్రీలత అన్నారు. నగరంలోని సీతారాంపూర్ బ్లూమింగ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళల భద్రత అనే అంశంపై కరీంనగర్ సిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఎం.ఏ ఖుద్దూస్ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో మహిళా సిఐ శ్రీలత మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో జరిగే సంఘటనలు మహిళల భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతాయన్నారు. టీనేజ్ వయసులో వేసే ప్రతి అడుగు జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలు తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా ఉన్నత శిఖరాలను అధిరోహించే అంశంలో చదువుపై దృష్టి సారించి కళాశాల పేరు ఉన్నతమైన స్థానానికి తీసుకు వెళ్లే దిశగా కృషి చేయాలన్నారు. కష్టపడి కాకుండా చదువును ఇష్టపడి చదవాలని, సోషల్ మీడియా వాడకం పట్ల, రాంగ్ కాల్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా మెదలాలి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు షీటీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంపును వినియోగించుకోండి

**-ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 2 :** పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ (సోమాజిగూడ) వారి సౌజన్యంతో ఆదివారం మంథని పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను వినియోగించుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ తెలిపారు. ఇట్టి మెగా హెల్త్ క్యాంపును రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకలు, గైనకాలజీ,గ్యాస్ట్రో,గుండెతో పాటు వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్ల చే పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఉచితంగా బిపి, జిఆర్‌బిఎస్, ఇసిజి, బిఎమ్‌డి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కావున మంథని పట్టణ, మంథని ప్రాంత ప్రజలు పరిసర మండలాల ప్రజలు వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకొని సద్వినియోగపరచుకోవాలని నల్మాసు ప్రభాకర్ కోరారు.

## లక్ష్మీపూర్ వాసికి అగ్రికల్చర్‌లో డాక్టరేట్



**చురకలు విలేకరి,జగిత్యాల, ఆగస్టు 2 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేష్ వ్యవసాయ శాస్త్రంలో పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. శనివారం హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. వరిలో ప్రోటీన్ల పరిమాణం, లక్షణాల విశ్లేషణ అంశంపై చేసిన పరిశోధనకు మహేష్ డాక్టరేట్ ను అందుకున్నారు.వరిలో ప్రోటీన్ల పరిణా మాన్ని విశ్లేషించడం ద్వారా మెరుగైన విత్తనాల అభివృద్ధికి దోహదపడేందుకు ఈ పరిశోధన ఉపయోగపడుతుందని తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ జానయ్య అన్నారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన యువకుడు అగ్రికల్చర్ లో డాక్టరేట్ పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్ ఎడ్యుకేషన్

## -నీట్ మెడిసిన్, ఐఐటీ జేఈఈ, ఐఐటి ఫౌండేషన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 02 :** మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కళాశాల నందు అనకాడమీ ఆన్లైన్ డిజిటల్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి గారు ఎంతో ముందు చూపుతో విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ కూడా మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో అనేక వినూత్న కార్యక్రమాలతో నూతన ఒరవడితో ముందుకు వెళుతున్నారు దీనిలో భాగంగా మన జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు విస్తరించడం మంచి శుభ పరిణామం అని పేర్కొన్నారు.దీనిలో భాగంగా ఐఐటి ఫౌండేషన్,నీట్ మెడిసిన్, ఐఐటి జేఈఈ సంబంధించిన ఆన్లైన్ శిక్షణ తరగతుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి ఈరోజు వాటిని ప్రారంభించి వాటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని అటువంటి ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్కిల్ యూనివర్సిటీ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు.దీనిలో భాగంగా ప్రతిరోజు ఈ పాఠ్యాంశాలని విద్యార్థిని విద్యార్థుల కు చేరేలాగా ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించడం జరిగింది. దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలైన ఐఐటీలు ఐఏఎంలు ఎయిమ్స్ లాంటి సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది ఆ సంస్థలలో ఎంపికైన విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ శిక్షణను కొనసాగిస్తారని చెప్పారు.తద్వారా బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు కూడా అత్యంత నాణ్యమైన విద్య అందించే అవకాశం లభిస్తుందని తెలియజేశారు.మనం అందించే బోధనతో పాటు అదనంగా ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఆన్లైన్ ద్వారా విద్యను కూడా అందించినట్లయితే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది.దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యావేత్తలు శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క విలువైన సూచనలను బోధనను అందిస్తారని తెలిపారు.విద్యార్థులు సైతం క్రమశిక్షణతో ఇప్పటినుండే ముందు చూపుతో వ్యవహరించాలని మంచి ఫలితాలు అందుకోవడానికి కృషి చేయాలని సూచించారు అలాగే ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు సూచించారు.అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు, ప్రిన్సిపాల్ శ్యామల ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెత్త శుద్ధి ఏది...?

## -గ్రామాలలో కానరాని ప్రత్యేక అధికారులు
## -అస్తవ్యస్తంగా మారిన పరిపాలన
## ఉన్నత అధికారులు చోరవచూపక పోతే గ్రామాలు అంధకారమే



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (02) :** గ్రామలలో సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమై దాదాపు 18 నెలదు కావస్తున్నా పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన కనిపించడం లేదు. దీంతో పల్లెల్లో పచ్చదనం, పరిశుభ్రత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.పల్లెల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో మురికి కాలువలు చెత్తాచెదారం నిండిపోయి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు చాపకింద నీరులా వ్యాపించడంతో ప్రజలు అసుపత్రులపాలు అవుతున్నారు.గ్రామాల్లో ఉన్న కార్యదర్శులు నామమాత్రం పనులు చేస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో పల్లెల్లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలో గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటీ కోండపుర్, వర్షకోండ, డబ్బ,ఎర్రపుర్, అమ్మకపెట్,ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ 17 గ్రామాలు ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పదవీ కాలం ముగిసిపోవడంతో ఈగ్రామాలకు ప్రత్యేకాధికారులుగా మండల, జిల్లా స్థాయి గెజిటెడ్ అధికారి మండల కేంద్రంకు ఉండగా,తహశీల్దార్, ఎంపిడిఓ,ఎంపిఓ,ఎఓ తదితర అదికారులు ఒక్కొక్కరికి ఓక్క గ్రామం చొప్పున గ్రామాలకు కేటాయిస్తూ ప్రత్యేకాధికారులుగా 2024 ఫిబ్రవరి 3న కలెక్టర్ నియమించారు.కానీ పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులు గ్రామాలవైపు కన్నెత్తి చూడకపోవడంతో గ్రామాల అభివృద్ధి నిలిచిపోయి, వార్డుల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల పాలవుతున్నారు.గ్రామాల్లో మురికి కాలువలను శుభ్రం చేయక పోవడం, శానిటేషన్ చర్యలు చేపట్టక పోవడంతో డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబలు తున్నాయి.

**కానరాని దోమల నివారణ ఫాగింగ్ మిషన్లు..**

గ్రామాల్లో దోమల బెడద ఎక్కువ కావడంతో ప్రజల అవస్థలు పడుతుంటే పట్టించుకోవాల్సిన ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.శానిటేషన్లో భాగంగా దోమల నివారణ కోసం వీధుల వెంట,గృహాల వెంట సాయంత్రం,రాత్రి వేళలో మిషన్లతో ఫాగింగ్ చేయాల్సి ఉండగా,వాటి మనుగడే కనబడటం లేదని ప్రజలు వాపోతున్నారు.ఓ పక్క వేసవి కాలం కావడం,ఆపై ఎండలు దంచి కొట్టడంతో ఉక్కపోత ఎక్కువై, పల్లెల్లో ప్రజలు రాత్రి ఆరుబయటే నిద్రిస్తున్నారు. దీంతో దోమలు ఎక్కువై ప్రజలనుకుట్టడంతో రోగాల పాలవుతున్నామని,దోమల నివారణకు రాత్రి వేళల్లో ఫాగింగ్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

**పోటోలకే పరిమితం....**

గ్రామలలో పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి పైన గ్రామపంచాయతీ, అంగన్వాడీ,ఆరోగ్యశాఖ అధ్వర్యం ప్రతి నిత్యం వార్డుల వారిగా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అదికార యంత్రాంగం సెల్ఫీలు, పోటోలు దిగి గుగుల్ టెం మాత్రమే అచరిస్తున్నరని గ్రామలలో డ్రైనేజీలు,పరిసరాల పరిశుభ్రత పైన పట్టింపు లేదని మండల ప్రజలు వాపోతున్నారు.

**పర్యవేక్షణ మరిచిన ప్రత్యేకాధికారులు**

గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు తాగునీటి వసతితో పాటు శానిటేషన్, గ్రామాల్లో అభివృద్ధి పనులు పర్యవేక్షణ వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాల్సిన ప్రత్యేకాధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ వారు చేసిన పనులను, చేయించిన, పర్యవేక్షించిన పనులను టూర్ డైరీలో నమోదు చేయాల్సి ఉంటుంది.కానీ గ్రామాల్లో ప్రత్యేకాధికారులు చేసిన పనులు నామమాత్రంగా ఉండటం, కొందరు అధికారులు అయితే గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. ఇప్పటికైనా కలెక్టర్,సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి గ్రామాల్లో తక్షణమే శానిటేషన్ చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు రాత్రి వేళల్లో ఫాగింగ్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రత్యేధికారులు పాలన కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అదికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామలలో పర్యవేక్షణ లోపం తో అపరిశుభ్రత గా**

**సుంచు రణదిర్ ములరాంపుర్**

సర్పంచ్ల పదవి కాలం ముగియటంతో ప్రభుత్వం ప్రత్యేక అదికారులను నియమించినప్పటినుండి గ్రామలలో ప్రత్యేక అదికారుల పర్యవేక్షణ కోరవడింది.

**ఉన్నత అదికారులు దృష్టి సారించాలి**

**నల్ల తిరుపతి రెడ్డి గోదుర్**

గ్రామలలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపం వల్ల పాలన నత్త నడకన సాగుతోంది.ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గం ను ఎర్పాటు చేసి అభివృద్ధి కోసం సహకరించాలి.

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు**

ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సలిం

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ అదికారులకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.గ్రామాల్లో ప్రజలకు తాగునీటి, శానిటేషన్,తదితర వసతులు సమ కూర్చాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులదే. ప్రత్యేకాధికారులు గ్రామాల వారీగా అభివృద్ధి పనులను శానిటేషన్ పనులను పర్యవేక్షించి గ్రామలలో ఎప్పటికప్పుడు పర్యటించాలి.

## హుజురాబాద్‌లో..
# నేడు ఆర్యవైశ్యుల వనభోజనాలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 2 :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమాన్ని ఆదివారం (నేడు) నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పట్టణ పరిధిలోని కెసి క్యాంప్ లోని ఆర్యవైశ్య భవనం వద్ద ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమానికి పట్టణంలోని వైశ్య మహిళలు,పిల్లలు,యూత్ పెద్దలు అందరూ విచ్చేసి ఆటపాటలతో అలరించాలని సంఘ ప్రతినిధి గందె శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా వనభోజనాలతో పాటు.. సాంస్కృతిక కార్యక్రమాలు, ఫన్ గేమ్స్ తెలిపారు. ప్రతిరోజు ఇంటి పనులతో, వ్యాపార ఉద్యోగ పనులతో యాంత్రిక జీవనం గడుపుతున్న వారికి ఉల్లాసం కలిగించే ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. హుజరాబాద్ ప్రాంత ఆర్యవైశ్యుల ఐక్యత చాటాలని ఆయన కోరారు.

# హిందూ స్మశాన వాటికకు ఫెన్సింగ్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 2 :** హుజురాబాద్ పట్టణంలోని హిందూ స్మశాన వాటిక చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం కోసం రూ.5 లక్షల మున్సిపల్ నిధులు మంజూరు కాగా.. శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ, ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, హరి శంకర్, నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, కటకం సత్యనారాయణ, నూక శ్రీనివాస్, రేణికుంట్ల సురేష్, నార్ల శ్రీనివాస్,అయిత బిక్షపతి, అయితే సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జవాన్, కిసాన్ కే బిజెపి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

## -పీఎం కిసాన్ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన శంకరపట్నం బిజెపి నేతలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 2 :** దేశానికి రక్షణగా ఉండే జవాన్ కు దేశానికి అన్నం పెట్టే కిసాన్ కి బిజెపి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ అన్నారు. శనివారం 20 వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలలో జమ చేసినందున వారణాసి నుండి భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతులను ఉద్దేశించి ప్రసంగించగా కేశవపట్నంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పీఎం కిసాన్ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతులకు బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ వెంకటేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, నాయకులు దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, మందాడి జగ్గారెడ్డి, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, గూళ్ళ రాజు, బొజ్జ సాయి ప్రకాష్, రమణ రెడ్డిలతో పాటు ఏఇఓలు, వివిధ గ్రామాల రైతులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 2 :** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శనివారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా ధర్మపురిలో కోర్టు అభివృద్ధి కోసం కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, త్వరలోనే నూతన కోర్టు భవనం కోసం సహకరి స్తానని,అలాగే న్యాయవాదుల సమస్యలను కూడా పరిష్కరిస్తానన్నారు. ధర్మపురి కోర్టు అభివృద్ధి కోసం కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే బార్ అసోసియేషన్ కు వచ్చి న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు ఆలుక వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురిబార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్,మరియు ఏ.జీ.పీ. ఇమ్మడి శ్రీనివాస్, న్యాయవాదులు రౌతు రాజేష్, బందెల.రమేష్, గూడ జితేందర్ రెడ్డి, జాజాల రమేష్, అప్పల నిరంజన్, కస్తూరి శరత్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# చింతకుంట ఈద్గాలో అక్రమ కట్టడం కూల్చేసిన మున్సిపల్ అధికారులు

**-అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర మంత్రి, మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లాం**
**-ఈద్గా భూమి అన్యాక్రాంతం కాకుండా.. అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలి**
**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేకరి,కరీంనగర్, ఆగస్టు 01 :** నగరంలోని చింతకుంట ఈద్గాలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న ఓఇంటిని రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇటీవలే కూల్చివేశారు. సర్వే నెంబరు 439లో 8 ఎకరాల 20 గుంటల స్థలాన్ని ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈద్గా కోసం కేటాయించగా ఇటీవలే కొందరు దళారుల ప్రోత్బలంతో ఈద్గా స్థలంలో అక్రమంగా ఇంటిని నిర్మాణం అక్రమంగా చేపడుతున్నారని విషయాన్ని తెలిసిన వెంటనే ఎంఐఎం పార్టీ నాయకులు స్పందించారు. ఈద్గాలో అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, స్థానిక కొత్తపల్లి తహసిల్దార్ కు, మున్సిపల్ కమిషనర్ కు ల దృష్టికి గురువారం ఎంఐఎం నేతలు తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన తహసిల్దార్ మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చింతకుంట ఈద్గా వద్దకు చేరుకొని అట్టి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు చింతకుంట ఈద్గా వద్దకు చేరుకొని, క్షేత్రస్థాయిలో ఈద్గా భూమిలో కూల్చేసిన అక్రమ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గత 14 సంవత్సరాలుగా ఈద్గా అంశం ఎటు తేలకుండా, నాన్చివేతకు గురవుతోందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు స్పందించి ఈద్గా స్థలానికి రక్షణ కల్పించాలని, అక్రమ నిర్మాణాలు జరగకుండా నిరోధించాలని, ఈద్గా భూమి అన్ని అక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. 2007-08లో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలో అప్పటి ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ వహజుద్దీన్, నాటి డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ప్రస్తుత ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లతో కలిసి, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని, అప్పటి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీపీ రామచంద్రరావు లను కలిసి కరీంనగర్ ముస్లింల సౌకర్యార్థం ఈదుగాకు భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేయగా, ఈ విజ్ఞప్తికి స్పందించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఈద్గా కోసం 25 ఎకరాల స్థలాన్ని కరీంనగర్ డెయిరీ కాంప్లెక్స్ లో కేటాయిస్తూ అప్పటి కలెక్టర్ డాక్టర్ సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశాలు జారీ చేయగా, ఆనాడు కొంతమంది ఈద్గా స్థలంపై బురద రాజకీయాలు చేయగా, అప్పటి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, ఎంఐఎం పార్టీ విజ్ఞప్తి మేరకు, ప్రస్తుతం చింతకుంటలో ఈద్గా కోసం సర్వే నెంబర్ 439లో 8ఎకరాల 20 గుంటల స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.

# సమగ్ర రైతు చట్టమే పరిష్కారం

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ ఆగస్టు 2 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర రైతు చట్టాలను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హుజురాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సమగ్ర చట్టాలు లేక పోవడం మూలంగా రైతులు అప్పుల్లో కొరుకుపోతూ వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార సులు అమలు చేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ అమలు చేయ లేమని చేతులెత్తేసింద న్నారు.వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుకు అదనంగా రెండింతలు కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు శాస్త్రీయ మద్దతు ధరలు కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి సరిపడే విధంగా ఎరువులు సరఫరా చేయాలని,రాష్ట్రానికి యూరియా కోత విధించడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమల్లో రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదన్నారు.రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.భూభారతిలో రైతు సమస్యలకు పరిష్కారం మార్గం రాష్ట్ర ప్రభుత్వమే చూపెట్టాలన్నారు. సదా బైనామాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తీవ్రమైన యూరియా కొరత ఉందని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని డిస్ట్రిబ్యూటర్లతో అధికారులు మిలాకత్ అయ్యారని ఆరోపించారు.సర్వేనెంబర్ యూనిట్గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వాసుదేవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, జిల్లా సహాయ కార్యదర్శులు శీలం అశోక్, జూనుతుల జనార్దన్ పాల్గొన్నారు.

# వికలాంగుడికి స్కూటీ అందించిన మంత్రి అడ్లూరి



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట్ 02 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లికి చెందిన దివ్యాంగుడు కొమురయ్యకు శనివారం స్కూటీ అందజేసి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఇచ్చిన మాట నెలబెట్టుకున్నారు.కొము రయ్య కు పూర్తి స్థాయిలో ఒక కాలు లేక ఇబ్బందిపడుతున్న విషయాన్ని మంత్రిఅడ్లూరి దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా అధికారులను ఆదేశించి స్కూటీనీ మంజూరు చేసి వెల్గటూర్ ఎంపీపీ కార్యాలయం వద్ద దివ్యాంగుడు కొమురయ్యకు మంత్రి అడ్లూరి,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి స్కూటీ అందజేశారు.ఈ సందర్భంగా కోరిన వెంటనే తనకు స్కూటిని మంజూరి చేసిన వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కొమురయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి విక్రేతల అరెస్టు




**-2.250 కిలోల గంజాయి, రెండు బైక్లు, సెల్ ఫోన్లు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 2 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను అరెస్టు రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని డివిజినల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నిందితులు చత్తీస్గడ్ రాష్ట్రంలోని డోర్నకల్ గ్రామానికి వెళ్లి అక్కడి నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి జగిత్యాలకు తీసుకవచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తుండేవారని తెలిపారు. శనివారం కొడిమ్యాల ఎస్ఐకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో కలసి పూడురు గ్రామ శివారులో గుండు ప్రశాంత్, బాలె నవీన్ ను అదుపులోకి తీసుకోని విచారించగా వారి వద్ద నుండి 2 కిలోల గంజాయి, ఒ బైక్, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని మరో నిందితుడు వంశీ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలకు చెందిన ముగ్గురు యువకులు తమ వద్ద నుండి 250 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి జగిత్యాలకు వెళ్లినట్లు తెలిపారు. దీంతో కొడిమ్యాల ఎస్ఐ ఈవిషయాన్ని జగిత్యాల పోలీసులకు తెలుపగా జగిత్యాల పోలీసులు మిషన్ కాంపౌండ్ వద్ద ఆవునూరి రణధీర్, ఆకుల అమర్నాథ్, రాయరపు మల్లికార్జునను అదుపులోకి తీసుకోని వారి వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రేతలను పట్టుకున్న మల్యాల సీఐ నీలం రవి, జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్, కొడిమ్యాల ఎస్ఐ సందీప్, జగిత్యాల ఎస్ఐ రవికిరణ్, పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.